అతిథి అధ్యాపకుల పోస్టులకుదరఖాస్తుల ఆహ్వానం

మెదక్, మే 27 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్ పోస్టులకు (అతిథి అధ్యాపకులుగా) దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ సువర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్, తూప్రాన్, రామాయంపేట, కొల్చారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికలు)లో తెలుగు, హిందీ, ఆంగ్లం, పీఈటీ, పీడీ, సివిక్స్, కామర్స్, భౌతిక, రసాయన, జువాలజీ, జీవశాస్త్రం, గణితం తదితర సబ్జెక్టుల్లో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్ల పోస్టులు (మహిళలకు) ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయ, అధ్యాపకుల ఖాళీల్లో పార్ట్‌టైం ప్రతిపాదికన పని చేసేందుకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, బీఈడీ కలిగి ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అన్ని ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అభ్యర్థులను మెరిట్, డెమో ఆధారంగా ఎంపిక చేస్తారని, డెమోలు ఈ నెల 31న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని సూచించారు.

అకాడమీల్లో ఖాళీల భర్తీకి అథ్లెటిక్స్ ఎంపిక

మెదక్ మున్సిపాలిటీ, మే 27: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని రీజినల్ క్రీడా వసతి గృహాలు, ఆయా అకాడమీల్లో మంజూరైన ఖాళీల భర్తీకి జూన్ 1 నుంచి 13వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుంచి ఆయా అకాడమీ పనుల్లో ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడాల అధికారి దామోదర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపికలకు వెళ్లే బాలబాలికలు వయస్సు ధ్రువపత్రం, స్టడీ సర్టిఫికెట్లు, లేటెస్ట్ 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్‌కార్డు వెంట తీసుకొని వెళ్లాలన్నారు. 10 నుంచి 12 ఏండ్ల లోపు వయస్సు గల వారికి జిమ్నాస్టిక్, స్విమ్మింగ్, 12 నుంచి 16 ఏండ్లలోపు వారికి అథ్లెటిక్స్, సైక్లింగ్, హ్యాండ్‌బాల్, హాకీ, వాలీబాల్, కుస్తీ పోటీల్లో ఎంపికలు నిర్వహించస్తామన్నారు. బాల్ ప్రవేశాలకు అండర్ 14లో వాలీ152 సె.మీ, అండర్ 16 నుంచి 18 వయస్సు వారు 156 సె.మీ ఎత్తు ఉండాలన్నారు. వాలీబాల్ ఎంపికలు సిద్దిపేట, మహబూబ్‌నగర్, ఓయా క్యాంపస్‌లో సైక్లింగ్ ఎంపికలు హన్మకొండలో, స్విమ్మింగ్, హ్యాండ్‌బాల్, రెజ్లింగ్ ఎంపికలు రాజన్న సిరిసిల్లలో, వనపర్తిలో హాకీ ఎంపికలు, ఖమ్మంలో అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు.

లైంగిక దాడికి పాల్పడితే చట్టరీత్యా చర్యలు

సమావేశంలో పాల్గొన్న అధికారులు

చిన్నశంకరంపేట, మే 27: మహిళలపై లైంగిక దాడులకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మన్నన్ అన్నారు. మంగళవారం తహసీల్ కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటుచేశారు. కమిటీ సభ్యులుగా తహసీల్దార్ మన్నన్, ఎంపీడీవో దామోదర్, ఎస్సై నారాయణగౌడ్, ఎంఈవో పుష్పవేణి, వైద్యాధికారి సాయిసింధు, పశువైద్యాధికారి గీతా మాలిక, ఏవో శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు అంజమ్మ, సంధ్య, ఏపీఎం లక్ష్మీనారాయణ నియమించారు.

గోవుల అక్రమ తరలింపును అడ్డుకోవాలి

చిన్నశంకరంపేట, మే 27: గోవుల అక్రమ తరలింపును అడ్డుకోవాలని తహసీల్దార్ మన్నన్, ఎస్సై నారాయణ గౌడ్‌కు బీజేపీ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. బక్రీద్ సందర్భంగా గోవులను అక్రమంగా తరలిస్తే అడ్డుకునేందుకు చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని వారు కోరారు.

వడ్లకుప్పకు ఢీకొని ఒకరు, కాలుజారి మరొకరు

శివ్వంపేట, మే 27: వడ్ల కుప్పకు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన బాణాపురం కార్తిక్, అతని స్నేహితుడు కొత్త యశ్వంత్ ఇద్దరు కలిసి సోమవారం రాత్రి గోమారం గ్రామంలోని మార్కెట్‌కు బైక్‌పై వెళ్లారు. మార్గమధ్యలో గోమారం హైస్కూల్ వద్ద రోడ్డుపై పోసిన ధాన్యం కుప్పకు ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. తీవ్ర గాయాలైన కార్తిక్ గాంధీ దవాఖానలో మృతిచెందాడు. అతని తండ్రి బాణాపురం నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కాలు జారి కిందపడి ఒకరు..

లింగోజిగూడ తండాలో మంగళవారం గుడి నిర్మాణ పనులు చేస్తూ కాలు జారి కిందపడి వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు కాకినాడ పెద్దాపురానికి చెందిన శిరం కొండబాబు (50)గా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా షాకీర్ అలీ

పెద్దశంకరంపేట, మే 27: పెద్దశంకరంపేట ఇన్‌చార్జి ఎంపీడీవోగా షాకీర్ అలీ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షాకీర్ అలీకి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు.

బీవీఆర్ఐటీ కళాశాలలో ఉచిత జౌట్రిచ్ శిక్షణ

నర్సాపూర్, మే27: నర్సాపూర్‌లోని బీవీఆర్ ఐటీ కళాశాలలో సౌరశక్తి నిర్వహణ, భద్రత, ఈవీ సాంకేతికతకు చెందిన జౌట్రిచ్ శిక్షణ నిర్వహించారు. ప్రిన్సిపాల్ సంజయ్ దూబే మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి జూన్ 1 వరకు ఈ శిక్షణ ఉంటుంని పేర్కొన్నారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగం, ఐఈఈఈఎస్‌బీ అండ్ పీఈఎస్ సొసైటీ భాగస్వామ్యంతో ఐటీఐ, గ్రాడ్యుయేట్ విద్యార్థులు, ప్రజా ప్రయోజనాల కోసం ఒక వారం ఉచిత జౌట్రిచ్ శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఈఈఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ చంద్రబాబు, మేనేజర్ బాపిరాజు, ఏఎవో సురేశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఎండీ అన్వర్(ఫైల్)

రామాయంపేట, మే 27: రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలైన వ్యక్తి మృతి చెందిన ఘటన రామాయంపేటలోని కేసీఆర్ కాలనీలో మంగళవారం జరిగింది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కేసీఆర్ కాలనీకి చెందిన ఎండీ అన్వర్ (45) కామారెడ్డి జిల్లా భిక్కనూరులో సైకిల్ మెకానిక్ పనిచేస్తున్నాడు. రోజులాగే సోమవారం పనికి వెళ్లి రాత్రి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో భిక్కనూరు జాతీయ రహదారిపై బైక్ వెనుక నుంచి ఢీకొట్టింది. మృతుడు కింద పడడంతోనే అప్పుడే వెనుక నుంచి వస్తున్న లారీ ఆయన పైనుంచి వెళ్లింది. దీంతో తీవ్రగాయాలతో మంగళవారం మృతి చెందాడు.

బీటీ రోడ్డు నిర్మాణానికి కొలతలు

నిజాంపేట, మే 27: నిజాంపేట-చిన్ననిజాంపేట గ్రామాల మధ్య రూ.2 కోట్ల వ్యయంతో 2.200 కి.మీ మేర బీటీ రోడ్డు మంజూరైన విషయం విధితమే. మంగళవారం పంచాయతీ రాజ్ డీఈఈ పాండురంగారెడ్డి, ఏఈ శరత్‌పవన్ నిజాంపేటలో బీటీ రోడ్డుకు కొలతలు తీసుకున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నిజాంపేట, మే 27: బచ్చురాజ్‌పల్లికి చెందిన దుర్గొళ్ల అనితకు రూ.43 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును చంద్రశేఖర్, నరేశ్ మహంకాళి, లింగం, మహేశ్, రామచంద్రం, స్వామి, రమేశ్ మంగళవారం అందజేశారు.

మందుబాబులకు అడ్డాగా సర్కారు బడి

గేటు లేకుండా ఉన్న కొంతాన్‌పల్లి జడ్పీహెచ్ఎస్



పాఠశాలలో పడేసిన మద్యం సీసాలు కాల్చి పడేసిన సిగరెట్లు తిని పడేసిన కవర్లు

శివ్వంపేట, మే 27: పాఠశాలలను దేవాలయాలుగా భావిస్తుంటే అక్కడ మాత్రం మద్యం ప్రియులకు అడ్డాగా మారుతున్నాయి. వేసవి సెలవులు ఉండడంతో వారు మరింత సౌకర్యంగా మార్చుకున్నారు. శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు మనబడి కింద అత్యాధునికంగా మార్చింది. చుట్టూ ప్రహరీ నిర్మించింది. సదరు కాంట్రాక్టర్ గేటు నిర్మించలేదు. దీంతో మద్యం ప్రియులకు ఆ బడి అడ్డాగా మారింది. ఎక్కడ చూసినా సిగరెట్ ముక్కలు, మద్యం సీసాలు, కవర్లు దర్శనమిస్తున్నాయి. అధికారులు స్పందించి పాఠశాలకు గేటు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయకుంటే రణరంగమే

చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్‌లు

చిలిపిచెడ్ పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌ల ముందస్తుగా అరెస్టు

పెద్దశంకరంపేట పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్‌లు

చిన్నశంకరంపేట, మే 27: జీపీ పెండింగ్ బిల్లులు విడుదల చేయకుంటే రణరంగమేనని సర్పంచ్‌లఫోరం మండలాధ్యక్షుడు యాదగిరి యాదవ్ హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టు చేశారు. మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీలత స్వామిరాజ్, తదితరులు ఉన్నారు.

చిలిపిచెడ్‌లో..

చిలిపిచెడ్, మే 27: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌కు వెళ్తున్న మాజీ సర్పంచులు యాదగిరి, స్వరూపా విఠల్‌ను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పెద్దశంకరంపేటలో

పెద్దశంకరంపేట, మే 27: పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ వెళ్తున్న మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. అభివద్ధి పనుల బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేయొద్దు: ఆర్డీవో

రైస్‌మిల్‌ను తనిఖీ చేసి యజమానికి సూచనలిస్తున్న ఆర్డీవో

రామాయంపేట, మే 27: పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేయద్దని మెదక్ ఆర్డీవో, రామాయంపేట పురపాలిక ప్రత్యేక అధికారి రమాదేవి ఆదేశించారు. మంగళవారం రామాయంపేట పురపాలికలో కమిషనర్, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వీధిలైట్లు, పారిశుధ్యం, రోడ్లు, తాగునీరు తదితర వాటిని ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. పారిశుధ్యం సరిగ్గా లేకుంటే దోమలు మురుగు కాల్వల్లో పెరిగి డయేరియా, డెంగీ, మలేరియా వస్తాయన్నారు. దోమలు వృద్ధి చెందకుండా మురుగు కాల్వల్లో ఫాగింగ్ చేయాలన్నారు. తమకు ఫిబ్రవరి జీతం రాలేదని, ఎన్నిసార్లు కమిషనర్‌ను అడిగినా ఫలితం లేదని, వేతనం ఇప్పించాలని పారిశుధ్య కార్మికులు ఆర్డీవోకు మొరపెట్టుకున్నారు. అనంతరం అక్కన్నపేట కొనుగోలు కేంద్రం, రైస్‌మిల్‌ను సందర్శించారు. ధాన్యం చివరి గింజ వరకు కొంటామన్నారు. ఆర్డీవో వెంట కమిషనర్ దేవేందర్, తహసీల్దార్ రజినీకుమారి, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఐ గౌస్, సుప్రభాతరావు తదితరులు ఉన్నారు.

ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మెదక్ రూరల్, మే 27: మండలంలోని ర్యాలమడుగు, ఎన్ఎస్ఎఫ్ విద్యుత్తు సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతులు, ట్రీ కటింగ్ తదితర పనులు చేయనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్‌బాబు, మెదక్ రూరల్ ఏఈ రాజ్‌కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. మెదక్‌లోని రెండు సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలు, తండాల్లో బుధవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, మే 27: బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ దినకర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. శాలిపేట మడూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. కరెంటు వినియోగదారులు సహకరించాలని కోరారు.

మండల మ్యాథ్స్ ఫోరం అధ్యక్షుడిగా బాలరాజు

పాపన్నపేట, మే 27: తెలంగాణ మ్యాథ్స్ టీచర్స్ ఫోరం పాపన్నపేట మండల అధ్యక్షుడిగా బాలరాజు (కుర్తివాడ) ఎంపికయ్యారు. ఉపాధ్యక్షుడిగా తాళ్ల శ్రీనివాస్ (లింగాయపల్లి చీకోడ్), ప్రధాన కార్యదర్శిగా పవన్‌కుమార్ (యూసూఫ్‌పేట్), కోశాధికారిగా విక్రాంత్ (గాంధారిపల్లి), మహిళా ఉపాధ్యక్షులుగా దివ్యతేజ(మల్లంపేట) ఎన్నికయ్యారు.

నాసికరం విత్తనాలు విక్రయిస్తే చర్యలు

విత్తన దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఎస్సై, ఇన్‌చార్జి ఏడీఏ

రామాయంపేట, మే 27: నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్సై బాలరాజు, ఏడీఏ రాజ్‌నారాయణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని విత్తన దుకాణాలను సందర్శించి, రికార్డులు పరిశీలించారు. విత్తనాలు తీసుకున్న రైతులకు కచ్చితంగా రసీదులు ఇవ్వాలన్నారు. దుకాణాలలో స్టాక్ రిపోర్టును ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు. నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కేసులు చేసి, లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు.

30న ధర్నాను విజయవంతం చేయాలి

పాపన్నపేట, మే 27: భూ సమస్యల పరిష్కారానికి 30న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకంలో కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వెంకటాయపల్లిలో పోస్టాఫీసు ప్రారంభం

వెంకటాయపల్లిలో పోస్టాఫీసును ప్రారంభిస్తున్న ఎంపీ రఘునందన్‌రావు

తూప్రాన్, మే 27: మండలంలోని వెంకటాయపల్లిలో బ్రాంచ్ పోస్టాఫీసును ఎంపీ రఘునందన్ రావు మంగళవారం ప్రారంభించారు. తూప్రాన్ మహంకాళి ఆలయంలో, కిష్టాపూర్ దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మాజీ సర్పంచ్ లంబ వెంకటమ్మ కుమారుడు రమేశ్ పోస్టల్ సేవలు అందడంలేదని విన్నవించడంతో వెంటనే ఉమ్మడి జిల్లాల సూపరింటెండెంట్ శ్రీహరితో మాట్లాడి పోస్టాఫీస్ మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు పిట్ల పోచయ్య, మున్సిపల్ అధ్యక్షుడు జానకీరామ్ గౌడ్, సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు నత్తి మల్లేశ్, ఎంపీడీవో శేషాద్రి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ శివానందం, నాయకులు లంబ రమేశ్, హరీశ్, పంచాయతీ కార్యదర్శి నవనీత తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో పోస్టాఫీసు చాలా కాలంగా అద్దె భవనంలో కొనసాగుతోంది. సుమారు 600 గజాల స్థలాన్ని పోస్టాఫీసుకు కేటాయించారు. దాన్ని కాపాడే బాధ్యతను అధికారులు, నాయకులు మరిచారు. దీంతో ఆ స్థలం అన్యాక్రాంతానికి గురవుతోంది. సీసీ రోడ్డును కూడా వేశారు. తూప్రాన్‌లో కబ్జాకు గురవుతున్న పోస్టాఫీసు స్థలాన్ని కాపాడాలని పలువురు ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు.

ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూపులు

బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

చిలిపిచెడ్, మే 27: మెదక్, సంగారెడ్డి డిపో బస్సుల కోసం ప్రయాణికులకు గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తున్నది. రోజూ సంగారెడ్డి, మెదక్ డిపో బస్సులు సమయానికి రావడం లేదని, వస్తే ఒకేసారి నాలుగైదు బస్సులు వస్తున్నాయని ప్రయాణికులు తెలిపారు. పటాన్‌చెరు బస్టాండ్‌లో మెదక్ రూట్ బస్సులు రోడ్డుపై ఆపుతున్నారని, దీంతో లగేజీ, చిన్న పిల్లలతో రోడ్డుపైన బస్సు ఎక్కాలంటే ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించడం లేదని చిట్కుల్ మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి తెలపారు. ఈ విషయంలో సంగారెడ్డి, మెదక్ జిల్లాల ఆర్టీసీ అధికారులను పట్టించుకుని పటాన్‌చెరు బస్టాండ్‌లో మెదక్ రూట్ బస్సులు ఆగేలా, మెదక్, సంగారెడ్డికి వెళ్లి రూట్ బస్సులు సమయపాలన పాటించేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

తీర్థ యాత్రలకు వెళ్లే వారి కోసం ప్రత్యేక రైళ్లు

మెదక్, (నమస్తే తెలంగాణ)/సిద్దిపేట/సంగారెడ్డి కలెక్టరేట్, మే 27: తీర్థ యాత్రలకు వెళ్లే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. జూన్ 14 నుంచి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ఈ రైళ్లను హైదరాబాద్ నుంచి ప్రారంభిస్తున్నట్లు ఐఆర్‌సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డీఎస్‌జీపీ కిశోర్ తెలిపారు.

ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర-SCZBG44): ఈ యాత్రలో (కాశీ) వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగ్‌రాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించుకోవచ్చు. ఈ యాత్ర జూన్ 14న ప్రారంభమై 22వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు రూ.16200, 3 ఏసీ రూ.26500, 2 ఏసీ రూ.35000 ఉంటుంది.

ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగాల యాత్ర - SCZBG43): ఉజ్జయిని (మహా కాళేశ్వర్ - ఓంకారేశ్వర్), త్రయంబకేశ్వర్ - భీమశంకర - ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహా కాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీమశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 5న ప్రారంభమై 13వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు రూ.14700, 3 ఏసీ రూ.22900, 2 ఏసీ రూ.29900 ఉంటుంది.

సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం), వాటర్ బాటిల్, టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, రైల్వేస్టేషన్ నుంచి ఆలయాలకు ప్రయాణం పూర్తిగా ఉచితం. ప్రతి రైలులో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినేటర్లు అందుబాటులో ఉండి అన్ని సౌకర్యాలు సమకూరుస్తారు. కోచ్‌కు ఒక సెక్యూరిటీ గార్డ్, రైలులో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలిపారు. వివరాలకు 9701360701, 9281030712, 9281495845, 9281030749, 9281030750లకు సంప్రదించాలని తెలిపారు.

మంత్రివర్గంలో బీసీలకు స్థానం కల్పించాలి

మెదక్ మున్సిపాలిటీ, మే 27: త్వరలో ఏర్పాటుకానున్న మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగరాం ప్రకటనలో కోరారు. మంత్రివర్గంలో అగ్రవర్ణాల వారు ఉన్నారని, ఈసారి జరిగే మంత్రివర్గ విస్తరణలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లోనూ బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

పూజా సామగ్రి వేలం

శివ్వంపేట, మే 27: చిన్నగొట్టిముక్ల శివారులోని చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో పూజా సామగ్రిని మంగళవారం వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన పాత్లోత్ హరిసింగ్ రూ.13 లక్షలకు పాట పాడి దక్కించుకున్నారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, ఈవో సారశ్రీనివాస్, పూజారి దేవదత్తుశర్మ, అధికారులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సుధాకర్

మెదక్ మున్సిపాలిటీ, మే 27: 2025-26 సంవత్సరానికి లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫ్ మెదక్ సిటిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా గందె సుధాకర్, కల్లూరి రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా సందీప్ ఎన్నికయ్యారు. త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోనున్నట్లు సుధాకర్ తెలిపారు. బాధ్యులు లక్ష్మారెడ్డి, వినయ్, సురేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పితృవియోగం

మంగ్యా (ఫైల్)

నిజాంపేట, మే 27: బచ్చురాజ్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నరేందర్‌నాయక్ తండ్రి మంగ్యా(72) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సంపత్, యూత్ మండల అధ్యక్షుడు మావురం రాజు తదితరులు మంగ్యా అంత్యక్రియల్లో పాల్గొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మారెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సంతాపం తెలిపారు.

తల్లీకూతురు మిస్సింగ్

శివ్వంపేట, మే 27: తల్లీకూతురు అదృశ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శభాష్‌పల్లికి చెందిన కోట్ల రాజు చిన్నకుమార్తె బంటు మమత (24) అత్తగారింటి నుంచి 15 రోజుల క్రితం తల్లిగారి ఇంటికి వచ్చింది. ఈ నెల 21న అత్తగారిల్లు రాయపోల్ మండలం వడ్డెపల్లికి వెళ్తానని తన కూతురు తనుశ్రీ(2)తో కలసి వెళ్లింది. కాని అత్తగారింటికి రాలేదని చెప్పడంతో తెలిసిన బంధువుల వద్ద ఆరా తీసినా జాడ లభించలేదు. మమత తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యువతి అదృశ్యం

నర్సాపూర్, మే27: యువతి అదృశ్యమైన ఘటన నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో జరిగింది. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణపల్లికి చెందిన గుండని యాదయ్య కుమార్తె నాగమణి (20) మూడేండ్ల నుంచి నర్సాపూర్‌లోని ఓ స్టీల్ దుకాణంలో పనిచేస్తున్నది. నెల రోజుల నుంచి పని మానేసి ఇంటి వద్దనే ఉంటున్నది. ఈ నెల 26న నర్సాపూర్‌లోని దుకాణానికి వెళ్లి డబ్బులు తీసుకొస్తానని చెప్పి వెళ్లింది. రాత్రి అయిన ఇంటికి తిరిగి రాలేదు. ఆమె సెల్‌కు కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్ వచ్చింది. దీంతో యువతి తండ్రి యాదయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హెల్పర్లు, CNC ఆపరేటర్లు, TIG వెల్డర్లు. జీతం: 12,000/- నుండి 30,000/- + PF & ESI, కంపెనీ: S2 ఇంజినీరింగ్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్, ఖాజీపల్లి. సంప్ర: 7075474613.
NT-325274

CHANGE OF NAME

★I, RAMAMMAGARI BHAGA REDDY, S/o. Malla Reddy, R/o. 14-3,